
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం /జులై 05 / 2023
https://vijayamdaily.com



# దూకుడు పెంచిన కాంగ్రెస్

## తెలంగాణ జిల్లాలో జడ్ స్పీడ్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
మూడు నెలల క్రితం ముడుసుకుని కుర్చున్న పార్టీ ఒక్కసారిగా ఎగిసిపడుతోంది.. ఎన్నడు లేని ఉత్సహం పార్టీ శ్రేణుల్లో కనిపిస్తోంది.. ఎప్పుడు కనివిని రీతిలో కార్యకర్తలు కదంతొక్కుతున్నారు.. సభలు, సమావేశాలకు భారీగా జనాలు తరలివస్తున్నరు. అసలు ఇంత జోష్ ఎలా వచ్చింది.. కారణం ఎవరు..? ఎందుకు కాంగ్రెస్ పార్టీలో యువసైనం కదం తొక్కుతోంది.. కాలు దువ్వుతోంది.. భారీ కేట్లను తొక్కుకుంటూ, ముళ్ల కంచను దాటుకుంటూ కలిసినడుస్తున్న కాంగ్రెస్ శ్రేణులకు ఎక్కడ నుంచి వచ్చింది ఈ ఉత్తేజం. మరింత వివరాలు తెలుసుకునేందుకు విజయం పత్రిక ఖమ్మం ప్రతినిధి అందించే ఈ కింది వార్తను పూర్తిగా చదవండి..

కాంగ్రెస్ పార్టీ యమజోష్ లో ఉంది.. కర్నాటక ఫలితాల అనంతరం తెలంగాణలో కాంగ్రెస్ మరింతగా దూసుకపోతుంది.. కర్నాటక ఫలితాలే తెలంగాణలో రావోచ్చు అనే సంకేతాల ఫలితమేమో కానీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎగిసిపడుతోంది.. యువకులు కదం తొక్కుతున్నారు.

➤ వివరాలు 02లో..

- కర్నాటక ఫలితం తెలంగాణపై ప్రభావం
- భట్టి పాదయాత్ర, పొంగులేటి రాకతో శ్రేణుల్లో ఉత్సాహం
- చాపకింద నీరులా విస్తరిస్తున్న కాంగ్రెస్
- తగ్గుతున్న బీజేపీ వేగం
- బీఆర్ఎస్ నేతల రాజీనామాతో యువతలో నైరాశ
- కనిపించని కమ్యూనిస్టుల ప్రభావం..అడ్రస్ లేని టీడీపీ
- అంతర్మథనంలో వైఎస్ షర్మిళ పార్టీ



## పునర్నిర్మాణం అంటే
# గడీల సంస్కృత..?

- బీఆర్ఎస్‌వి మధ్యయుగపు కాలం నాటి ఆలోచనలు
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క
- తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

➤ వివరాలు 02లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
తెలంగాణ పునర్నిర్మాణం అంటే గడీల సంస్కృత అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నట్లు మూడు నెలల నుండే జిల్లా మండల కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## తెలంగాణ విద్యార్థులకు
# ప్రభుత్వం గుడ్ న్యూస్..

### తెలంగాణ స్టేట్ మెడికల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్‌కు సవరణ
### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
### ట్విట్టర్ వేదికగా హర్షం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
### ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల తరుపున సిఎం కేసీఅర్, మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
వైద్య విద్య చదవాలనుకునే తెలంగాణ విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిందని, తెలంగాణ స్టేట్ మెడికల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్‌కు సవరణ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆయా ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన అంశాన్ని ట్విట్టర్ వేదికగా వివరించారు. ఏపి రీ-ఆర్గనైజషన్ ఆక్ట్ మరియు ఆర్టికల్ 371డి నిబంధనలకు లోబడి అడ్మిషన్ రూల్స్ కు సవరణ చేయడం జరిగిందన్నారు. దీని ప్రకారం, 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేయాల్సి ఉంటుందని, అంతకు ముందు 85 శాతం మాత్రమే స్థానిక విద్యార్థులకు ఉండగా, మిగతా 15శాతం అన్ రిజర్వుడుగా ఉండేవారని పేర్కొన్నారు. ఇందులో తెలంగాణతో పాటు ఏపీ విద్యార్థులు కూడా పోటీపడి ఎంబిబిఎస్ సీట్లు పొందేవారని, తాజా నిర్ణయం వల్ల తెలంగాణ విద్యార్థులకు ఎక్కువ ఎంబీబీఎస్ సీట్లు దక్కనున్నాయని వివరించారు. తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు చేరువ చేయడంతో పాటు, తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు సీఎం కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించడం శుభ పరిణామం అని వెల్లడించారు.

➤ వివరాలు 06లో..

## పండితాపురంలో భగ్గు మంటున్న
# వర్గ పోరు..

- ఇరు వర్గాలు రాళ్లు, బీరు సీసాలతో దాడులు
- పలువురికి గాయాలు ఒకరి పరిస్థితి విషమం
- పోలీస్ పహార నడుమ పండితాపురం గ్రామం
- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ, కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



➤ వివరాలు 02లో..

(ఖమ్మం/ కామేపల్లి-విజయం న్యూస్):
గతంలో పండితాపురం గ్రామం అంటే ఘర్షణలకు ఎక్కువ అవకాశాలు ఉండేవి, రాను రాను గ్రామంలో నాయకులకు చైతన్యం రావడం కేసులు ఎక్కువ కావడంతో వారు దాడులకు స్వస్తి చెప్పి స్నేహభావం కొనసాగిస్తున్నారు. అంతా బాగానే ఉన్నా గత కొంతకాలంగా రెండు వర్గాల మధ్య వర్గ పోరు రగులుకుంది. ఈ తరుణంలో సోమవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ ,కాంగ్రెస్ పార్టీ (పొంగులేటి వర్గం)మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది.ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు బిఆర్ఎస్ కార్యకర్తలపై రాళ్లతో,బీరు సీసాలతో కర్రలతో దాడులు చేశారు.

# దూకుడు పెంచిన కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి..**

కర్నాటక ఫలితాలు తెలంగాణలో ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నప్పటికి, రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా ముందుకు సాగు అవకాశం ఉంది. కచ్చితంగా 100 స్థానాలను కైవసం చేసుకుని తెలంగాణలో ప్రభుత్వాన్ని కొనసాగించాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకు గాను జిల్లాకు చెందిన కార్యకర్తలు, ప్రజలు, గ్రామీణ స్థాయి పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాలని కంకణంకట్టు కున్నరు. అధికార పార్టీ నుంచి ఎంత ఒత్తిళ్లు చేస్తున్నప్పటికి కాంగ్రెస్ పార్టీని వీడని కార్య కర్తలు, నాయకులు పార్టీ కోసం సర్వం త్యాగం చేస్తూ అధికార పార్ట నేతల ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనిచేస్తున్నారు. అందుకు కారణం ఒక్కడే.. ఒకే ఒక్కడు.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ. భారత్ జోడో యాత్ర పేరుతో కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని ఊపిరిపోశారు. అప్పటి వరకు వర్గపోరుతో, పార్టీ నుంచి వలసలతో నిశబ్ధంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ జిల్లో ఎగిసిపడుతోంది. ఇతర పార్టీల నుంచి జనాలు కాంగ్రెస్ కు చేరే అవకాశం కనిపిస్తోంది.

### కాంగ్రెస్‌లో చేరికల జోరు

కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు ఊపందుకుంది.. ఒక వైపు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు తెలంగాణ రాష్ట్రంలో అనూహ్య స్పందన లభించింది. ఆయన చేపట్టిన పాదయాత్రతో అప్పటి వరకు వర్గపోరుతో కొట్లాడుకున్న నేతలంతా ఒక తాటిపైకి వచ్చి పాదయాత్రను సూపర్ సక్సెస్ చేశారు. ఆ తరువాత సీఎల్పీ నేత భట్టి విక్రమార్ చేపట్టిన పాదయాత్ర 108 రోజుల పాటు 36 నియోజకవర్గాలో 1336 కిలోమీటర్ల దూరం పాటు చేపట్టగా, ఆ పాదయాత్ర అద్భుతంగా సక్సెస్ అయ్యింది. అదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర చాలా అటుపోట్లను ఎదుర్కున్నది. అడవి ప్రాంతంలోని అదివాసులను కలుస్తూ వచ్చిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అనేక మంది ప్రజలను కలుస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుకే భట్టి చేపట్టిన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర అద్భుతంగా ముగిసింది. అయితే ఒక వైపు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రతో పాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రతో తెలంగాణ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రమే మారిపోయింది. ఒక వైపు రాహుల్ గాంధీ పాదయాత్ర, మరో వైపు భట్టి విక్రమార్క పట్టువదలని కఠోర శ్రమ, ఇంకో వైపు పీసీసీ అధ్యక్షుడు చేపట్టిన యాత్ర కాంగ్రెస్ పార్టీలో జోష్ నింపింది. అంతేకాకుండా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండ్ టీమ్ కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో ఆ పార్టీకి ఎన్నలేని మైలేజీ వచ్చిందనే చెప్పాలి. ఇప్పుడు ఏ గ్రామంలో చూసిన భట్టి పాదయాత్ర, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాయినింగ్ గురించే మాట్లాడుకుంటున్నారు. ఇంతలా ప్రచారం సాధించారంటే కచ్చితంగా ఆ ఇద్దరు నేతలకే క్రిడెంట్ ఇవ్వాల్సిది. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీలో జోష్ కనిపిస్తోంది. యువత కూడా ఇప్పుడు కాంగ్రెస్ పట్ల ఆకర్షితులు అవుతున్నారు. కమ్యూనిస్టుల ప్రాబల్యం ఉన్న ఖమ్మం, నల్గొండ జిల్లాలో సైతం పట్టు సాధించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ జిల్లాలో కమ్యూనిస్ట్ ప్రాభల్యం ఎక్కువగా ఉంటంది. దీంతో యువత కూడా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండ్ టీమ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఖమ్మం జిల్లాలో రాజకీయ ముఖచిత్రం మొత్తం మారిపోయినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. కొంతమంది ఇతర పార్టీలో అసమ్మత్తులుగా ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని చూస్తున్నారు. ఇదిలా ఉంటే బీజేపీ పార్టీ నుంచి బండి సంజయ్ ను అధ్యక్ష స్థానం నుంచి తప్పించడంతో బీజేపీ పార్టీ పతనం వైపు వెళ్తున్నంట్లుగానే చెప్పవచ్చు. ఇక బీజేపీ పార్టీ బీఆర్ఎస్ పార్టీల నడుమ కొంత చెలిమి కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. ఆ రెండు పార్టీలో కలిసిపోతుండటంతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న కొంత మంది చోటామోటా నాయకులు కావాలనే గొడవలు పెట్టే పరిస్థితి కనిపిస్తోంది. చేతుల కలపడంతో కమ్యూనిస్టులు పూనితులవుతారు చెప్పచ్చోచు.

> **కేసీఆర్ పట్ల యువతకు వ్యతిరేకతా**
>
> **తెలంగాణలో ఇప్పటికే కేసీఆర్ ఛర్మిషా తగ్గుతూ వస్తోంది. ప్రజలు మునుపటిలా కేసీఆర్ అంటే జబ్బలు చరుచుకునే పరిస్థితి లేదు. యువతలో సీఎం కేసీఆర్ పట్ల చాలా వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉంది. పేర్ లీకేజీలకు నిరుద్యోగ సమస్యలు రాచపుండులా సలుపుతున్నాయి. ఈ క్రమంలో ఏడాది చివరిలో జరిగే ఎన్నికల్లో మళ్లి అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందే..**

### బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య గట్టిపోటీ..?

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టిపోటీ ఉంటుందని మీడియా సంస్థలు గగ్గోలు పెడుతున్నాయి. ఇటీవలే ఒక సర్వే చెప్పిన వివరాలు ప్రకారం బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందన్నారు. ఆ సర్వే ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 100 కు పైగా స్థానాలను గెలిచే అవకాశాలు ఉన్నాయి. ఆసర్వేలో కచ్చితంగా కాంగ్రెస్ మొదటి స్థానంలో, బీఆర్ఎస్ రెండవ స్థానంలో బీజేపీ మూడవ స్థానంలో ఉన్నట్లు చెబుతున్నాయి. అయితే ఈ సర్వే ప్రకారం రేపటి నుంచి మరింతగా రెచ్చిపోయే అవకాశం ఉంది.

### కనిపించని కమ్యూనిస్టులు

ఇక వైపు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అనే యుద్ధం జరుగుతుండగా ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీలు కనిపిస్తకుండా పోయారు. ముఖ్యంగా పాలేరు, ఖమ్మం, భద్రాచలంలో సీపీఐ పార్టీ, ఇల్లెందు, పినపాక, వైరా, మధిర నియోజకవర్గాలో అక్కడక్కడ తమ ప్రభావాన్ని కొల్పోతుంది. సీపీఎం, సీపీఐ లతో పాటు జనశక్తి, జనసమితి పార్టీల అడ్రస్ లేకుండా పోయాయి. ప్రస్తుతం కచ్చితంగా సీపీఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుడమ మాత్రమే పోటీ పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కానీ నాడు బలంగా ఉన్న సీపీఎం, సీపీఐ పార్టీలు కనుమరుగు అవుతున్నట్లుగానే కనిపిస్తున్నాయ్ చూడాలి ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయో.

---

## పునర్నిర్మాణం అంటే గడీల సంస్కృత..?

**మొదటి పేజీ తరువాయి..**

జిల్లా పోలీస్ యంత్రంగానికి కూడా తెలుసని అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేశారని అన్నారు. అయినా ప్రజా అభిమానం ముందు వారి ప్రయత్నాలు విఫలం చెంది తండోప తండాలుగా ప్రజలు హాజరై సభను విజయవంతం చేశారని అన్నారు. నేడు రాష్ట్రంలో మధ్యయుగపు కాలంనాటి సంస్కృతి కనిపిస్తుందని తెలంగాణ ను పునర్నిర్మానం చేస్తున్నాము అంటూ హైదరాబాద్ రాష్ట్రంలో చూసిన నిజం నిరంకుశ పాలన తిరిగి కొనసాగిస్తున్నారని విమర్శించారు.దీనినే పునర్నిర్మాణం అనే భావనలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. వందల ఎకరాల్లో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు గడీల తరహా ఫామ్ హౌస్‌లను కట్టి భూ దందాలు సెటిల్మెంట్లు చేస్తున్నారని ఆరోపించారు. నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కృష్ణ గోదారి జలాల నుండి ఒక ఆయకట్టుకు నీరు అందించిన పాపాన పోలేదని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాలేశ్వరం ద్వారా అదనంగా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా కాలేశ్వరం కింద బ్రాంచ్ కెనాల్, పంట కాలవలు తీశారా, బ్రాంచ్ కెనాల్స్ డిస్ట్రిబ్యూటర్స్ కెనాల్ లేకుండా ఎక్కడ ఏ గ్రామానికి నీరు ఇచ్చారు అప్పనంగా అడ్డంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రచార ఆర్భాటాలతో 45 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాగ్ కూడా కాలేశ్వరం ప్రాజెక్టు విధానాలను తప్పు పట్టిందని అన్నారు. ఒక్క ఎకరానికి నీరు ఇవ్వకుండా 80 వేల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పుకుంటున్నారని అన్నారు. ఏ నీళ్ళ కోసం అయితే రాష్ట్రం తెచ్చుకున్నామో ఆ నీళ్లు రాకుండా చేస్తున్నారని దూషించారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను రీడిజైన్ చేసి ప్రజలకు అందించాల్సిన అవసరం ఉన్నా కూడా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ విమర్శించిన విధంగా బిజెపికి బీఆర్ఎస్ పార్టీ బీ టిం అనే మాట వాస్తవం అని అన్నారు. పాట్నాలో జరిగిన బిజెపి వ్యతిరేక పార్టీల కూటమిలో అఖిలేష్ యాదవ్ కూడా పాల్గొన్నారని హైదరాబాదులో అదే అఖిలేష్ యాదవ్‌తో కెసిఆర్ రహస్య మంతనాలు జరుపుతున్నారని, బిజెపికి వ్యతిరేకంగా ఐక్యమవుతున్న కూటమి పక్షాలను విడదీసే ప్రయత్నం చేస్తున్నారని తద్వారా భారతీయ జనతా పార్టీ మేలు చేయడానికి బీఆర్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్కు వేసిన ప్రతి ఓటు బిజెపికే చెందుతుందని ప్రజలు ఆలోచించాలని కోరారు. విలేకరుల సమావేశ అనంతరం ఖమ్మం మార్కెట్ కమిటీ ఎక్స్ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు,పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, వడ్డే నారాయణరావు, పుచ్చాకాయల వీరబద్రం, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియల్, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కన్వీనర్ బుల్లెట్ బాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,వనం బాబు,మద్ది వీరారెడ్డి,బోనకల్ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, మాజీ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్ధుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని మంజుల, లకావత్ సైదులు నాయక్ ఉన్నారు.

---

## పండితాపురంలో భగ్గు మంటున్న వర్గ పోరు..

**మొదటి పేజీ తరువాయి..**



అనంతరం వారు ప్రతిదాడులు చేశారు. ఈదాడుల్లో మేకపోతుల మహేష్ కారు అద్దాలు ధ్వంసమైయ్యాయి. అంతటితో ఆగకుండా సోమవారం ఉదయం బీఆర్ఎస్ కార్యకర్తలపై పొంగులేటి వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారు. ఈ దాడులలో చల్లా శేషు కు తీవ్ర గాయాలు కాగా ఖమ్మం వైద్యశాలలో చేర్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించారు. బీఆర్ఎస్ వర్గానికి చెందిన చల్లా వెంకటనారాయణ, చల్లా అనిల్, నాగేంద్రబాబు, ఆర్వపల్లి కోటమ్మ, మేకపోతు ల లక్ష్మీ, చల్లా రవి లకు గాయాలయ్యాయి.వారిలో చల్లా రవి, వెంకటనారాయణ, అనిల్, నాగేంద్ర బాబు లు ఖమ్మంలో చికిత్స పొందుతున్నారు. కాంగ్రెస్ పొంగులేటి వర్గానికి చెందిన మేకపోతుల మహేష్ ,బత్తుల నాగరాజు రామచందర్ లకు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఇరు వర్గాల దాడులకు ప్రజలు భయబ్రాంతులకు గురౌతున్నారు.తాము గ్రామంలో ఉండలేని పరిస్థితిలో ఉన్నామని ఇలాంటి దాడులను అరికట్టాలని కోరుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ ఏసిపి బసవ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పోలీస్ పహరా నిర్వహించారు. గ్రామంలో 144 సెక్షన్ అమలు చేశారు. గ్రామంలోపోలీసులు బందోబస్తు నిర్వహించారు. వారంతపు సంతను నిలిపివేశారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే భానోతు హరిప్రియ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బానోతు హరిసింగ్ లు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ఖమ్మంలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య, అల్లూరి

- అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపడుదాం.
- దొడ్డి కొమరయ్య, అల్లూరి సీతారామరాజు ఆశయాలు కొనసాగిద్దాం.
- సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాలు నిర్వహణ...
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, జూన్ 4 (విజయం న్యూస్):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సభ, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం జిల్లా ఆఫీస్ సుందరయ్య భవన్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముందుగా దొడ్డి కొమరయ్య, అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, విస్నూరు దేశముఖ్‌ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేటి ప్రభుత్వాలు వివిధ రకాల పన్నుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా కొమరయ్య స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్యను స్మరించుకోవడమంటే నాటి ఆంధ్ర మహాసభ ఏర్పాటు, దానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టులు, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ, వేల గ్రామాలు వెట్టి, దోపిడీ నుండి విముక్తి, 4వేల మంది అమరుల ప్రాణ త్యాగాలు స్మరించుకొవడమే అని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలో లిఖించదగిన పోరాటంగా, దేశంలో జరిగిన అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చి, దేశంలో భూ సంస్కరణల (భూ పంపిణీ) చట్టం ఏర్పాటుకు, భూ సీలింగ్ చట్టం ఏర్పాటుకు పునాదిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిలిచిందన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కునుకులేకుండా చేసాడు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు 1897 జుల్కై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు. సీతారామరాజు ప్రధాన అనుచరుడు, సేనాని గంటందొర. ఈయనది నడిరపాలెం గ్రామం. గంటం దొర, మిగిలిన అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు. బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను కాల్చుకు తినడం మొదలుపెట్టింది. ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు. నేటి బిజెపి ప్రభుత్వం నాటి పోరాటంలో అగ్రభాగాన నిలిచిన కమ్యూనిస్టులపైన దాడులు, జనసంఘ్, ఆర్.యస్.యస్ పేర్లతో భూస్వాములకు, జాగిర్ధార్లకు అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు. భవిష్యత్తులో వివిధ కార్మిక, వ్యవసాయ చట్టాల మార్పుల ద్వారా కేంద్రం తెరలేపుతున్న దోపిడీకి వ్యతిరేకంగా అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, ఎస్ నవీన్ రెడ్డి, ఆర్ ప్రకాష్, బషీరుద్దీన్, జిల్లా నాయకులు తుశాకుల లింగయ్య, బోడపట్ల సుదర్శన్, చింతల రమేష్, తుడుం ప్రవీణ్, పి.సంగయ్య, బోడేపూడి విజ్ఞాన కేంద్రం సభ్యులు ఎస్.కె.జాన్, వీరబాబు, సాగర్ పాల్గొన్నారు.



## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

స్థానిక బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బ్రిటిష్ వారిపై స్వతంత్ర పోరాటంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అలుపెరగని పోరాటం చేసి తెల్లదొరలను గడగడలాడించిన గొప్ప పోరాట యోధుడు. స్వతంత్రోద్యమంలో దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి విప్లవ వీరుడు అల్లూరి ఆదివాసీల హక్కుల కోసం పోరాడి బ్రిటిష్ వారిని మెడలు వంచి ఎంతోమంది ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చిన వీరుడు మన అల్లూరి. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతెటి వీరభద్రయ్య, కో కన్వీనర్స్ బచ్చల పద్మ చారి, షేక్ మస్తాన్, బాసాటి హనుమంతరావు, వల్లపు సోమరాజ్, దొడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, మాలమనాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కామా ప్రభాకర్, యువజన నాయకులు గుండమాల ఆంజనేయులు, బత్తుల గోపాల, కాకుమాని రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరులో వర్షం.. రైతుల్లో హర్షం

**ఏన్కూరు. జులై 4 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలంలో మంగళవారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం కురిసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా వర్షాలు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మండల వ్యాప్తంగా చాలా గ్రామాల్లో పత్తి విత్తనాలు నాటారు. సకాలంలో వర్షాలు కురవక చాలా చోట్ల పత్తి విత్తనాలు మొలకెత్తలేదు. కొన్నిచోట్ల మొలకెత్తడంతో రైతులు వర్షాల కోసం ఎదురు చూశారు.. ఇప్పటికే పలు గ్రామాల్లో వర్షాలు కురవక గ్రామ దేవతలకు పూజలు చేశారు.. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది. దీంతో రైతులకు ఊరట కలిగింది.

# 59జీవోను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోడి

**కల్లూరు డివిజన్ లో 1361 దరఖాస్తులు ఆమోదం**

**ప్రజలకు అవగాహన కల్పించిన కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, జూలై 4(విజయం న్యూస్):**

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి జీవో 59 ద్వారా ప్రభుత్వం చేపట్టిన క్రమబద్ధీకరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్, జలగం నగర్, ఎన్టీఆర్ నగర్ లలో పర్యటించి, జీవో 59 దరఖాస్తుదారులకు డిమాండ్ చెల్లింపుపై అవగాహన కల్పించారు. క్రమబద్ధీకరణ తో చేకూరే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని కోల్పోతే నష్టపోతారని వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవో 59 క్రింద కల్లూరు డివిజన్ లో 1,361 దరఖాస్తులను ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఇట్టి దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణ చేసి, పట్టాలు జారికిగాను ప్రభుత్వ కనీస భూ ధర చెల్లింపుకు డిమాండ్ జారిచేయుట జరిగినదని ఆయన అన్నారు. డిమాండ్ మేరకు చెల్లింపులు చేసి, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి క్రమబద్ధీకరణ చేసి, పట్టాల జారిచేయుట జరుగుతుందన్నారు. క్రమబద్ధీకరణతో సర్వ హక్కులు వస్తాయన్నారు. బ్యాంకర్లు నిర్మాణాలు తదితర అవసరాలకు ఋణాలు అందజేస్తారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత తహసీల్దార్, మునిసిపల్ కమిషనర్లు సంయుక్తంగా క్షేత్ర సందర్శన చేయాలని, డిమాండ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. డిమాండ్ చెల్లించకుండా అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వారిపై తగు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, సత్తుపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, కమీషనర్ సుజాత, అధికారులు తదితరులు ఉన్నారు.





## బీసీలకు వరం లక్ష రుణం

### దరఖాస్తు దారులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం/సత్తుపల్లి, జూలై 4(విజయం న్యూస్):**

సత్తుపల్లి పట్టణంలో మంగళవారం జీవో 59 దరఖాస్తుదారులకు అవగాహన కల్పించుటకై పర్యటించిన జిల్లా కలెక్టర్ జవహర్ నగర్ లో ల్యాండ్రి షాప్ నిర్వహిస్తున్న నిమ్మగడ్డ సత్యనారాయణ ను బిసి లకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం దరఖాస్తుపై ఆరాతీశారు. సర్టిఫికెట్లు పొందింది లేనిది అడిగి తెలుసుకున్నారు. తాను ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసినట్లు ఆయన కలెక్టర్ కు తెలిపారు. మంజూరు మొత్తంతో స్టీమ్ ఐరన్ పెట్టాలని, వాషింగ్ మెషిన్ ఏర్పాటుచేసుకోవాలని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, సత్తుపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్ సుజాత, అధికారులు తదితరులు ఉన్నారు.

# అమరజీవి కొమరయ్య

- కొమరయ్య ఉద్యమ స్ఫూర్తి స్ఫూర్తిదాయకం
- ప్రజల గుండెల్లో కొమరయ్య పదిలం
- కొమరయ్య కు నామ ఘన నివాళి
- అధికారికంగా కొమరయ్య వర్ధంతి, జయంతి
- కొమరయ్య వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ ఘన నివాళి

**ఖమ్మం, జూలై 04 (విజయం న్యూస్):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య అమరజీవని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా నామ ఘనంగా నివాలర్పించారు.సామాన్య కుటుంబంలో జన్మించిన కొమరయ్య మహోన్నత ఉద్యమానికి ఆద్యుడయ్యాడని ఆయన చేసిన ఉద్యమాలను కొనియాడారు. సేవలను, పోరాటాలను స్మరించు కున్నారు. అమరుల ఆశయాల సాధనకు అంకితం కావడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఆయన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు పోయి, సమజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో అశువులు బాసిన తొలి అమరుడు కొమరయ్య అన్నారు. కొమరయ్య తన జీవితాన్ని ప్రజల కోసం అర్పించిన గొప్ప



పోరాట యోధుడు అని అన్నారు. వెట్టి చాకిరి విముక్తి కోసం శ్రమించారని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి భావి తరాలకు ఆదర్శమన్నారు. భూమి కోసం భుక్తి కోసం పోరాడి, ప్రాణాలు వదిలిన కొమరయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసికెళ్లాలని అన్నారు.కోమరయ్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలంగాణా ప్రభుత్వం అమరుల త్యాగాలను స్మరించుకుంటూ అణగారిన వర్గాలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అమరుల త్యాగాల చరిత్రను నిత్యం స్మరించుకొనేలా హైదరాబాద్ నడిగడ్డపై దశాబ్ది ఉత్సవాల చారిత్రక సందర్భంలో 'తెలంగాణ అమర జ్యోతి'ని ప్రజ్వలనం చేసుకున్నామని నామ గుర్తు చేసుకున్నారు. అమరుల స్మారకం మనకు నిత్య స్ఫూర్తి నందిస్తుందన్నారు.దొడ్డి కొమురయ్య త్యాగాన్ని స్మరించుకొనే దిశగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ చేసిందని నామ తెలిపారు.

### గంగారాం మృతికి ఎంపీ నామ సంతాపం

శాసనమండలి సభ్యులు ఎల్.రమణ తండ్రి గంగారాం గారి మృతి పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. గంగారాం మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం ప్రకటించారు.వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని నామ ప్రార్థించారు.ఈ సందర్భంగా రమణ కుటుంబం తో ఉన్న అనుబంధాన్ని నామ గుర్తు చేసుకున్నారు.

## కాంగ్రెస్ నాయకులపై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య
- పండితాపురం ఘటనలో గాయపడిన వారికి పరామర్శ

**(ఇల్లెందు-విజయం న్యూస్):**



కామేపల్లి మండలం, పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులపై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమ వారం రాత్రి పండితాపురం గ్రామంలో జరిగిన దాడి ఘటనలో గాయపడి ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న బాధితులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మండలా ధ్యక్షుడు హన్మంతరావు ప్రోద్భలంతోనే తమ పార్టీకి చెందిన మేకపోతుల మహేష్ గౌడ్, బాణోతు రామచంద్రు, బత్తుల నాగరాజుల సహా మరికొంతమందిపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన గుండాలు కొంతమంది దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని ఆరోపించా రు. బీఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని ఓర్వలేకనే ఫ్యాక్షన్ రాజకీయాలకు బీఆర్ఎస్ తెరలే పిందని దుయ్యబ ట్టారు. నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాం డ్ చేశారు. లేనిపక్షంలో స్టేషన్ ఎదుట తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# గిరిజనుల ఆశా జ్యోతి సీఎం కేసీఆర్

### సత్తుపల్లిలో పోడు పట్టాలను పంపిణి

**(సత్తుపల్లి-విజయం న్యూస్)**

గిరిజనుల ఆశా జ్యోతి సీఎం కేసీఆర్ అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. గిరిజనులకు పోడు పట్టాలను పంపిణీ చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఐటీడీఏ పీవో పొట్రు గౌతం, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్. దశాబ్దాలుగా గిరిజనులు చదును చేసిన పోడు భూములను సాగు భూములుగా మార్చి యాజమాన్య హక్కు కల్పిస్తూ పోడు పట్టాలను పంపిణీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని బుగ్గపాడు, చెరుకుపల్లి, కాకర్లపల్లి, రేగళ్ళపాడు, రుద్రాక్షపల్లి గ్రామాలకు చెందిన 1,196 మంది రైతులకు 1,649 ఎకరాలకు పోడు పట్టాలను గిరిజనులకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జిల్లా కలెక్టరు గౌతమ్, భద్రాచలం ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి పోట్రు గౌతమ్, డీఎఫ్ఓ సిద్దార్ధ్ విక్రమ్ సింగ్‌తో కలసి పంపిణి చేసారు. తెలంగాణ రాష్ట్రం అవిర్భవించి 9 సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పోడు భూములను సాగు చేసుకున్న అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించడం జరుగు తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్షల 51 వేల 146 మంది పోడు రైతులకు పట్టాలు



అందించడం జరుగుతుందని తెలిపారు. 2006 ఆటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 డిసెంబర్ 13 కు ముందు వరకు సాగు చేస్తున్న వారిని అర్హులుగా గుర్తిస్తూ పోడు పట్టాలను అందించడంతో పాటు పట్టాలు అందుకున్న వారందరికి ఈ వానాకాలం నుండే రైతుబంధును అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో బంజారాల, అదివాసుల అత్మగౌరవాన్ని సమున్నతంగా చాటే విధంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన స్థలాన్ని కేటాయించి 50 కోట్ల రూపాయలతతో సంత్ సేవాలాల్ బంజార భవన్, కుమ్రంభీం ఆదివాసి భవన్‌గా నిర్మించడం జరిగిందని తెలిపారు. గిరిజనుల పండుగలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని, 350 కోట్ల రూపాయలను ఖర్చు చేసి మేడారంలో మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అడవిబిడ్డల సంక్షేమమం దిశగా తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు.

### వర్షాల కోసం టిఎల్ పేటలో పూజలు

**ఏన్కూరు జూలై 4 (విజయం న్యూస్)**



వర్షాల కోసం ప్రజలు గ్రామ దేవతలకు అభిషేకాలు పూజలు చేస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతూ గ్రామస్తులు గ్రామ దేవతలకు పూజలు జలాభిషేకాలు చేశారు. మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో గ్రామస్తులు బోనాలు ఎత్తుకొని ఊరేగిం పుగా బయలుదేరి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. వర్షాలు కురవాలని, పంటలు పండాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. మండలంలో పలు గ్రామాల్లో కూడా వర్షాల కోసం గ్రామదేవతలకు పూజలు చేశారు.

### విద్యార్థులకు కరాటేలో శిక్షణ

**ఏన్కూరు జూలై 4 (విజయం న్యూస్)**



జాతీయ స్థాయి కరాటే పోటీల విజేత, ఏన్కూరు మండలం టిఎల్ పేట గ్రామానికి చెందిన చల్లా మాధవి తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు కరాటేలో శిక్షణ, అవగాహన కల్పించింది. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో మాధవి ప్రథమ విజేతగా నిలిచి, టిఎల్ పేటకు గుర్తింపు తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తనకు కరాటేలో శిక్షణ ఇచ్చిన కరాటే కరాటే మాస్టర్ ఎర్ర శ్రీకాంత్‌ను స్మరించుకున్నారు.



### ఏఆర్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన నర్సయ్య

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఏఆర్ ఏసీపీగా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లా నుండి ఖమ్మం జిల్లాకు బదిలీపై వచ్చిన .నర్సయ్య మంగళవారం ఏఆర్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. క్లూస్ టీమ్ ఇన్స్‌పెక్టర్ గా భాధ్యతలు స్వీకరించిన నరేష్ ఖమ్మం క్లూస్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా భాధ్యతలు నిర్వహిస్తున్న నరేష్ ఇన్స్‌పెక్టర్‌గా పదోన్నతి పొంది హైదరాబాదులో రిపోర్ట్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖమ్మం క్లూస్ టీమ్ ఇన్స్‌పెక్టర్‌గా తిరిగి భాధ్యతలు చేపట్టారు. ఆనంతరం ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# దేవుళ్ళ రూపాలలో మానవుల విగ్రహాలను నిషేధించాలి

**భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నాగేష్ యాదవ్, ప్రెసిడెంట్ సిద్ధి రమేష్ యాదవ్, ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్**

(ఖమ్మం-విజయం న్యూస్):

దేవుళ్ళ రూపంలో మానవుల విగ్రహాలను పెట్టడం వలన దేవుళ్ళని అవమానించినట్లు అవుతుందని, ప్రజల విశ్వాసం ను అవహేళన చేసినట్లు అవుతుందని, రాబోయే రోజులలో ఈ సంస్కృతి పెడదారి పట్టే అవకాశం ఉందని, దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఒక ప్రత్యేక చట్టం తీసుకుని వచ్చి దేవుళ్ళ రూపంలో మానవుల విగ్రహాలను నిషేధించాలని భారత యాదవ సంగతి రాష్ట్ర అధ్యక్షులు దాసరి నగేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేష్ యాదవ్, జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు,



డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా కొంతమంది పని కట్టుకొని రాజకీయ కుట్ర కోణంలో దేవుళ్ళ రూపాలను మానవులకు అంటగట్టి విగ్రహాన్ని రూపొందించడం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. జాతీయ రాజకీయాలను ప్రభావితం ప్రభావితం చేసి, తెలుగు ఖ్యాతిఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన నందమూరి తారక రామారావు ఎవరికి వ్యతిరేకం కాదని, ఆ విగ్రహాన్ని దేవుళ్ళ రూపంలో ఆవిష్కరించరాదని న్యాయస్థానం స్టే విధించి తీర్పు ఇచ్చినప్పటికీ, చట్టాన్ని ఉల్లంఘించి విగ్రహాన్ని పెట్టాలని ప్రయత్నించడం సరైన పద్ధతి కాదని, దీనిపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాస్త యాదవ సంఘం నాయకులు లిక్కి కృష్ణారావు, అల్లిక సంతోష్, నాగరాజు దాసరి నాని యాదవ్ గజ్జి రవి, గజ్జి కోటేశ్వరరావు, పచ్చిపాల వీరబాబు, దాసరి ఉదయ్, జి రామారావు, అప్పారావు, మల్లికార్జునరావు, హరికృష్ణ, రోహిత్, ఉపేందర్, బి.శ్రీను, సురేష్, నాగరాజు, నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాలు పేదలకు శాశ్వత పరిష్కారం

**పట్టాలు వచ్చిన రైతులందరికీ ప్రభుత్వ పథకాలు వస్తాయి**

ఖమ్మం/పెనుబల్లి, జూలై 4 (విజయం న్యూస్):

పోడు భూములకు ప్రభుత్వం ఇచ్చే పట్టాలు శాశ్వత హక్కుగా, భావితరాలకు భద్రత అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం పెనుబల్లి మండల కేంద్రంలోని సప్తపది గార్డెన్స్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి పెనుబల్లి మండల ంలోని 12 గ్రామాల 901 మంది పోడు రైతులకు సంబంధించి 1437.275 ఎకరాల పట్టా పాస్ పుస్తకాల పంపిణీని కలెక్టర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, 2005లో ఆటవీహక్కుల చట్టం క్రింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కేవలం 6144 మంది గిరిజన రైతులకు పోడు పట్టాలు ఉండేవని అన్నారు. ప్రస్తుతం పోడు భూ సర్వే చేపట్టి, 6589 మందికి 13139.05 ఎకరాలకు పాస్ పుస్తకాలు జారిచే సామన్నారు. పెనుబల్లి మండలంలో



గతంలో 110 మందికి 370 ఎకరా లకు పోడు పట్టాలు ఉండేవని, ఇప్పు డు 801 మందికి ఇచ్చామన్నారు. అర్హులైన గిరిజన కుటుంబానికి ఫారె స్ట్ శాఖ నుండి ఎలాంటి వత్తిడిలు ఉండవని ఆయన తెలిపారు. మిగిలిన అటవీ సంరక్షణ పై దృష్టి పెట్టాల న్నారు. ఆదివాసీలు అటవీ శాఖకు పూర్తిగా సహకరించాలన్నారు. భూమి కీలకమైన ఆస్తి అని ఆయన అన్నా రు. జల్ జంగల్ జమీన్ అని కొము రం భీం అన్నారో, అడవులను రక్షిం చుకుంటూ, వాటి ద్వారా బ్రతుకుదె రువు పొందాలన్నారు. పట్టా హక్కు మాత్రమే కాదని, రైతుబంధు, రైతుభీమా, గిరివికాసం అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని ఆయన తెలిపారు. ఇట్టి భూముల్లో ప్రభుత్వ సాయంతో ఆయిల్ పామ్ తోటలు పెట్టవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లా డుతూ, అటవీ హక్కు చట్టం క్రింద పట్టాలు ఇచ్చి, పూర్తి స్థాయిలో హక్కు లు కల్పించి, ప్రభుత్వం గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపింద న్నారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో 4.5 లక్షల ఎకరాలకు హక్కులు కల్పించిందని ఆయన తెలిపారు. పట్టా కలిగిన సాధారణ రైతులకు కలిగే లబ్ది పోడు రైతులు పొందుతారన్నారు. స్వయం పాలనకు ఆందోళనలు చేస్తున్న గిరిజనుల 3900 కు పైగా తండాలు, గూడెం లను గ్రామ పంచాయతీలుగా మార్చిందన్నారు. రైతుబంధు, రైతుభీమా, గిరివికాసం, సీతారామ జలాలు, బ్యాంక్ రుణాలు అన్ని రకాల లబ్ది వుంటుందన్నారు. ప్రతి గిరిజన గూడెం కు కరంట్ ఇచ్చామన్నారు. పట్టాలిచ్చి, హక్కులు కల్పించాక, పోడు కేసులకు అర్థం లేదని, సీఎం అన్ని పోడు కేసులను ఎత్తివేశారన్నారు. గిరిజనేతరులకు ప్రభుత్వం అన్యాయం చేయదని, అధైర్య పడవద్దని ఎమ్మెల్యే తెలిపారు. పోడు పట్టాల లబ్దిదారులతో కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు సహఫంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ భద్రాచలం పీవో గౌతమ్ పోట్రూ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనా రాయణ, ఎఫ్డివో మంజుల, ఎంపిపి, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిట ీసిలు, అధికారులు పాల్గొన్నారు.



# జాగర్లమూడి ఆశయ సాధనకు కృషి

ఏన్కూరు జులై 4 (విజయం న్యూస్)

జాగర్లమూడి కృష్ణయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా నాయకులు అమర నేని వీరభద్రం కోరారు. మంగళవారం మండల పరిధిలోని జన్నారం గ్రామంలో కృష్ణయ్య వర్ధంతిని జరిపారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృష్ణయ్య సిపిఐ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, మేడ భూషయ్య, నాగేశ్వరరావు, నగధరరావు, రాంబాబు, నరసింహారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు అండగా మంత్రి పువ్వాడ

**కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన పీఏ రవికిరణ్**

(రఘునాథపాలెం,ఖమ్మం-విజయం న్యూస్)

రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మృతిచెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు లకావత్ లక్ష్మీ కుటుంబాన్ని మంత్రి పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అనంతరం వారి కుమారులు లకావత్ చంధ్య,నంద్యాలను పరామర్శించి వారి కుటుంబానికి పువ్వాడ ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండదపు నర్సింహారావు, ఆత్మ కమిటి చైర్మన్ భూక్య లక్ష్మణ్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాము నాయక్, ఉప సర్పంచ్ రమేష్,తేజావత్ శంకర్, వార్డ్ మెంబర్స్ లాలూ, భిక్షం,సైదులు,తేజావత్ రాము

# పోడు రైతులకు మేలు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం

## పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాముల నాయక్, ఎమ్మెల్సీ తాతా

(వైరా/ఖమ్మం-విజయం న్యూస్)

పోడు రైతులకు మేలు చేసిన ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమేనని వైరా ఎమ్మెల్యే రాములయ్య ఎమ్మెల్సీ తాత మధు తెలిపారు. మంగళవారం పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మె ల్యే రాముల నాయక్ తో కలిసి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పోడు భూముల పరిష్కారం కై నిర్వహించి రాష్ట్రంలోని పోడు భూములకు పట్టాలు మంజూరులి పోడు భూములకు పట్టాలు అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఆదివాసి, గిరిజన బిడ్డలను కాల్పులు జరిపి పొట్టన పెట్టుకున్నారు. ఆదివాసి గిరిజన బిడ్డలకు సానిక ఎమ్మెల్యే రాములు నాయక్ గారితో కలిసి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా




బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ప్రభుత్వం మంజూరు చేసిన పోడు భూముల పట్టాలను అందజేశారు.పోడు భూముల పట్టాలను అందుకున్న లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడుతూ గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ.. పోడు భూములను సాగు చేసుకుంటున్నా అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్షల 51 వేల 146 మంది పోడు రైతులకు పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు. 2006 ఆటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 డిసెంబర్ 13 కు ముందు వరకు సాగు చేస్తున్న వారిని అర్హులుగా గుర్తిస్తూ పోడు పట్టాలను అందించడంతో పాటు పట్టాలు అందుకున్న వారందరికి ఈ వానాకాలం నుండే రైతుబంధును అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో బంజారాల, అదివాసుల అత్మగౌరవాన్ని సమున్నతంగా చాటే విధంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో అత్యంత ఖరీదైన స్థలాన్ని కేటాయించి 50 కోట్ల రూపాయలతతో సంత్ సేవాలాల్ బంజార భవన్, కుమ్రంభీం ఆదివాసి భవన్గా నిర్మించడం జరిగిందని తెలిపారు. గిరిజనుల పండుగలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నా మని, 350 కోట్ల రూపాయలను ఖర్చు చేసి మేడారంలో మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. గత పాలకులు పోడు భూముల పట్టాలు అడిగితే కేసులు, కాల్పులు జరిపి గిరిజన, ఆదివాసి బిడ్డలను పొట్టను పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిబిడ్డల సంక్షేమమం దిశగా తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వామ్మో.. వర్షాకాలం

- మండల కేంద్రాన్ని దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్య..
- అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ..
- చినుకుపడితే రోడ్లపైకి మురుగునీరు..
- ఏటా వర్షాకాలంలో ప్రజలకు తప్పని ఇబ్బంలు
- వరదతో పాఠశాల విద్యార్థులకు నరకయాతన..





**చంద్రుగొండ జులై 4 (విజయం న్యూస్):** ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతుల కల్పన ఎంతో ముఖ్యం. ప్రధానంగా రోడ్లు, కాలువలు, తాగునీటి సౌకర్యాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించాల్సి ఉంది. అయితే మండల కేంద్రం లో మాత్రం ఆ పరిస్థితి లేదు. కీలకమైన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎక్కడికక్కడ కాలువలు అధ్వానంగా మారాయి. చిన్నపాటి వర్షానికే రోడ్లపై మురుగునీరు చేరుతుంది. అనేక ప్రాంతాలు ముంపునకు గురువుతున్నాయి. దీర్ఘకాలికంగా ఈ సమస్య వేధిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ సమస్యలపై దృష్టి సారించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రజలు నరకయాతన పడుతున్నారు.

### ఇది పరిస్థితి...

ప్రభుత్వాలు, పాలకవర్గాలు మారిన మండల కేంద్రమైన చంద్రుగొండలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలకు శాపంగా మారింది. ఏళ్ల తరబడి ప్రతిపక్ష పార్టీ నాయకులు, జిల్లా అధికారులకు, మంత్రులకు, ఎమ్మెల్యే లకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా నేటికీ కార్యరూపం దాల్చడం లేదు. చినుకు పడితే రోడ్డుపై పారే వరద నీరు ఇళ్లల్లోకి, ప్రధాన సెంటర్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోకి కూడా ఈ వరద నీరు చేరుతుంది. చంద్రుగొండ నుండి జూలూరుపాడు వరకు రూ.22 కోట్ల అంచనాతో ఐదేళ్ల క్రితం డబుల్ రోడ్డు మంజూరు అయింది. రోడ్డు వేసే సమయంలో సైడ్ డ్రైనేజీలు నిర్మించాలని గ్రామస్తులు, రాజకీయ నాయకులు ఆందోళన చేసిన సదరు కాంట్రాక్టర్ సైడ్ డ్రైనేజీలు నిర్మించలేదు. ఈ డ్రైనేజ్ సమస్యపై మండల సర్వ సభ్య సమావేశాలలో పలుమార్లు ప్రజా ప్రతినిధులు తీర్మానాలు చేసినా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. మండల కేంద్రం నుంచి జూలూరుపాడు వెళ్లే రహదారిని నూతనంగా నిర్మించడంతో రోడ్డు ఎత్తులో ఉండడంతో ఇండ్లు లోతట్టులో ఉన్నాయి. దీంతో వర్షాకాలం వరద నీరు ఇళ్లల్లోకి చేరుతుంది. ఇంట్లో మహిళలు బయటకు రాలేని దుస్థితి నెలకొంది. ఈ వరద నీరు దుర్గంధం వెలుజులుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. దోమల వరద నీటిపై స్వైర విహారం చేస్తూ, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు జ్వరాల బారిన పడుతున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి శాఖ ఇంజనీరు స్థానికంగా ఉండడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు..

### వానొస్తే చెరువును తలపిస్తున్న పాఠశాల...

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల లోతట్టుగా ఉండడంతో చిన్న వర్షం వచ్చిన వరద నీరు చేది చెరువును తలపిస్తుంది. పాఠశాలకు విద్యార్థులు వెళ్లేందుకు తీవ్ర ఇక్కట్లు పడాల్సి వస్తుంది. అదేవిధంగా పాఠశాల గదుల్లోకి నీరు చేరుతున్నడటంతో విద్యార్థులు కూర్చున్నందుకు వీలు లేక ఇళ్లకు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. పాఠశాల ఆవరణ క్రీడ మైదానంలో విద్యార్థులు ఆటలకు దూరంగా ఉంటున్నారు. గతంలో పాఠశాల సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా అధికారులకు పలుమార్లు ఎస్ఎంసి కమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కనీసం పట్టించుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మన ఊరు మన బడి పథకం పెట్టిన వరద నీరు మళ్ళించే ప్రయత్నాలకు నిధులు మంజూరు చేయకపోవడం గమనార్హం. ఆ నిధులు కేవలం మరమ్మతులకే వెచ్చిస్తున్నారు.



## భట్టి విక్రమార్క పాదయాత్రలో ముగింపు వరకు పాల్గొనడం సంతోషంగా ఉంది

**ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని**

**(నేలకొండపల్లి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం నామవరంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం లో పాదయాత్ర ముగిసే వరకు పాల్గొన్న వారితో ఆయన సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని మాట్లాడుతూ భట్టి విక్రమార్క పాదయాత్రలో నేను కూడా పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. మండుటెండతో పాటు అకాల వర్షాలను సైతం లెక్కచేయకుండా భట్టి విక్రమార్క పాదయాత్ర చేయడం ప్రజల సమస్యల పట్ల ఆయనకు ఉన్న చిత్త శుద్ధిని తెలియజేస్తుందని అంజని తెలిపారు. పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 10 కి 10 సీట్లు గెలుస్తుందని అంజని చెప్పారు.తెలంగాణా రాష్ట్రంలో కూడా భట్టి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు.

# తెలంగాణ విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్..

(మొదటిపేజీ తరువాయి..)

తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేరిందని, నాడు తెలంగాణలో 2850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే, ఇప్పుడు 8340 సీట్లకు పెరిగిందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఉన్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 1,895 సీట్లు ఉండగా, ఇందులో 15శాతం అన్ రిజర్వుడు కోటాగా 280 సీట్లు కేటాయించాల్సి వచ్చేదని, ఇందులో తెలంగాణ విద్యార్థులతో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా అవకాశం పొందేవారని, దీంతో తెలంగాణ విద్యార్థులు సీట్లు కోల్పోవాల్సి వచ్చేదన్నారు. ఇదే విధానం కొనసాగితే, పెరిగిన మెడికల్ కాలేజీల్లో కూడా 15శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుందని, దీని వల్ల మరిన్ని సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుందన్న ఆలోచనతో దీన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం, అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేస్తూ నిబంధనలకు సవరణ చేసిందన్నారు. కొత్తగా వచ్చిన 36 మెడికల్ కాలేజీలకు ఆ నిబంధన వర్తించకుండా తాజా సవరణ చేసిందని, దీంతో 520 మెడికల్ సీట్లు తెలంగాణ విద్యార్థులకు అదనంగా లభిస్తున్నాయని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎంబిబిఎస్ బీ కేటగిరి సీట్లలో 85% సీట్లు తెలంగాణ విద్యార్థులకే చెందేలా లోకల్ రిజర్వ్ చేసుకోవడం వల్ల తెలంగాణ విద్యార్థులకు అదనంగా 1300 ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ రెండు నిర్ణయాల వల్ల మొత్తం 1820 సీట్లు ప్రతి ఏటా దక్కనున్నాయని, 1820 సీట్లు అదనంగా అంటే దాదాపు 20 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుతో సమానమని, ప్రతి ఏటా కాలేజీలు పెరిగినా కొద్దీ ఈ సీట్ల మరింత పెరుగుతాయని అన్నారు. కొత్త మెడికల్ కాలేజీలలో అల్ ఇండియా కోట 15% సీట్లు యధాతదంగా ఉండగా దీనిలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తో సహా దేశంలో ఎక్కడివారైనా మెరిట్ ప్రకారం అడ్మిషన్ పొందవచ్చునని చెప్పారు. తెలంగాణ విద్యార్థుల డాక్టర్ కల సాకారం దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావుకి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.